మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 2 డిసెంబరు 2023 పేజీలు 8


# అభ్యర్థుల తలరాత తేలేది రేపే

## - 3న ఎన్నికల ఓట్ల కౌటింగ్

## - గెలుపు ధీమాలో బిఆర్‌యస్, కాంగ్రెస్, బిజెపి

**మహబూబ్‌నగర్‌బ్యూరో, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లాలో అసెంబ్లీ సాధారణ ఎన్నికలు ముగిసాయి. ఎన్నికల కౌంటింగ్ ఈ నెల 3వ తేదీన నిర్వహించేందుకు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. మహబూబ్‌నగర్ జిల్లాలోని పాలమూరు యూనివర్సిటిలో కౌంటింగ్ నిర్వహిస్తున్నారు. జడ్చర్ల, దేవరకద్ర, మహబూబ్‌నగర్ అసెంబ్లీ అభ్యర్థుల భవితవ్యం రేపు తేలనుంది. పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో ఇప్పుడు అన్ని పార్టీల అభ్యర్థులు విజయం పై ధీమా వ్యక్తం చేస్తున్నారు. పై మూడు ప్రాంతాల్లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌యస్ పార్టీలు ప్రధాన పోటీని ఇవ్వగా ఓటర్లు ఎవరివైపు మొగ్గుచూపారనే విషయం మిగతా 2లో

# 'కూలీ' మంచేదెవరిని తేల్చేదెవరిని



- అందరి పల్లకీ మోసింది ఆబోయిలే
- పెదవి విప్పని ఓటరు
- గెలుపోటములపై నేతలమల్లగుల్లాలు



**అందరిపల్లకీమోసింది ఆబోయిలే..**

ఎన్నికల ప్రచారంలో తరలిన జనాన్ని చూపిస్తూ ఆ ఓట్లన్ని తమవే అన్నట్లు తమ మెజారిటీ చూడండి అంటూ నేతలు తమ ప్రచారంలో చెప్పుకుంటూ జనంలో ఓ హైప్ క్రియేట్ చేస్తూ వచ్చారు. ఐతే జనం మాత్రం తాము ఫలానా పార్టీ అనో ఓటు ఈ పార్టీకే వేయాలన్న ఆలోచన కాకుండా నిత్యం పొల్లాల్లో ఇతర పనుల్లోకి వెల్లే అడ్డా కూలీలుగా భావిస్తూ రాజకీయ పార్టీల సభలు, సమావేశాలు, ఊరేగింపులకు పోలో మంటూ వెల్లారు. సాధారణంగా నిత్యం ఏ పనికి వెల్లినా ఉదయంనుండి సాయంత్రం వరకు పనివేళలు ఉండటం సహజం. కానీ ఎన్నికల సీజన్ కావడం బిజీ షెడ్యూల్ ఉండటంతో షిఫ్ట్ సిస్టమ్‌లో జనం రాజకీయ పార్టీల కూలీకి వెల్లారు. ఒక్కోరోజు ఆయా రాజకీయ పార్టీల సభలు ఒకేసారి కొద్ది సమయంతేడా ఉంటే ఇంకేం అక్కడ జై కొట్టేది అయిపోయి కూలీ డబ్బులు చేతిలో పడగానే కండువా తీసి అక్కడే పడేసి మరో కండువాతో ఇంకో వాహనం ఎక్కడం అక్కడా నినాదాలు ఇచ్చి తిరిగి ఇంటికి చేరి ఆరెండు లేదా మూడు సమావేశాల గురించి మరిచిపోతున్నారు. ఈ క్రమంలో అందరి వారుగా కూలీకి వెల్లిన జనం తాము ఓటు వేసే సమయంలో మాత్రం తమ ఇష్టం వచ్చిన పార్టీకి ఓటు వేసుకుంటున్నారు. ఓటు ఏ పార్టీకి వేశామన్న విషయం బయటకు చెపితే అనవసర మైన నిష్టూరాలు కొనితెచ్చు కోవడం ఎందుకన్న భావనతో పెదవి విప్పడం లేదు. ఒక వేళ చెప్పినా మాటల్లో అడిగే వ్యక్తి ఏపార్టీకి అనుకూల మన్న విషయా న్ని పసిగట్టి అందుకు అనుగుణంగా సమాధానం చెప్పే యత్నం చేయడంతో పార్టీల బలాబలాల రహస్యం ఇవిఎంలు మిగతా 2లో

**పోలింగ్** పూర్తికాగానే గెలుపోటములపై ఆ యా పార్టీల అభ్యర్థులు, నేతలు, కార్యకర్తలు మల్లగుల్లాలు పడుతున్నారు. ఏఊరిలో ఎంత మెజారిటీ అన్న విషయంలో ప్రతి పార్టీతమదే మెజారిటీ అంటూ చెప్పుకుంటున్నారు. కార్యకర్తలు స్థానిక నేతల సమాచారంతో అభ్యర్థులు కొద్దిసేపు సంబరపడ్తున్నా లోలోపల భయంతో ఉన్నారు. పాజిటీవ్ సమాచారంతో పాటుసర్వేల పేరుతో వస్తున్న విశ్లేషణలు నేతల్లో గుబులు రేపుతున్నాయి. ముఖ్యంగా తమ గ్రామంలో తమదే మెజారిటీ అని చెపుతూనే పక్కగ్రామంలో మాత్రంకాస్తా ఓట్ల శాతం తక్కువే నట అని చెప్పే మాటలు అభ్యర్థుల్లో గుబులురేపుతున్నాయి. ఓటరు సైతం తమ ఓటు ఎవరికి వేసార్న విషయాన్ని చెప్పే విషయంలో చాలా గుట్టుగా మర్మగర్బంగా వ్యవహరిస్తున్నారు. అడిగే వారినే ఎదురు ప్రశ్నలు వేసి తిక మక పరిచే స్థాయికి ఓటర్ ఎదిగాడు. సంస్థలు, వ్యక్తి గత టీంలు ఇతర విశ్లేషకులు ఎగ్జిట్ పోల్ పేరుతో చేబుతున్న వివరాలు చేస్తున్న ప్రచారం మరింత గందరగోళానికి దారితీస్తున్నాయి. ఎవరి మదిలో ఉన్న ఆలోచనలకు అనుగుణంగా అనుకూల ప్రతికూల ఫలితాలు వారి నోట వస్తున్నాయన్న వాదన కూడా ఉంది.

**- నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్**

## ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

### - జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల మేజర్ న్యూస్:** ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, సాధారణ పరిశీలకులు పి వసంత కుమార్ తెలిపారు. శుక్రవారం గోనుపాడు పాలిటెక్నిక్ కళాశాలలో జనరల్ పరిశీలకులు వసంత కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఈవీఎం స్ట్రాంగ్ రూములోని ఈవీఎం లను రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి సీల్ వేసి భద్రపరచడం జరిగిందని తెలిపారు. అలంపూర్, మరియు గద్వాల్ నియోజకవర్గాలకు సంబంధించి ఈవీఎంలను భద్రపరచడం జరిగిందని తెలిపారు. రాజకీయ పార్టీల ఏజెంట్లు ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకుని ఐడి కార్డులు తప్పనిసరిగా మిగతా 2లో




# హంగ్ ఛాన్సే లేదు.. హ్యాట్రిక్ సీఎం కేసీఆర్..

- 2018లోనూ తప్పుడు సర్వేలతో అయోమయం
- 71కి పైగా స్థానాలతో సింగిల్ లార్జెస్ట్ పార్టీ మాది
- మహబూబ్‌నగర్‌లో అత్యధిక మెజారిటీతో నేను గెలుస్తా
- మీడియా సమావేశంలో మంత్రి వి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మూడవ తేదీ నాడు వెలువడే ఫలితాల్లో అధికార బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా తిరిగి అధికారంలోకి వస్తుందని... కెసిఆర్ మూడోసారి ముచ్చటగా ముఖ్యమంత్రి అవుతారని మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు తప్పుడు సర్వేలతో ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని సురభి నాటకాలకు మించి వారు నటిస్తున్నారని ఆయన విమర్శించారు. శుక్రవారం నాడు న్యూ టౌన్ లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి ప్రసంగించారు... 2018లోనూ తమకు కేవలం 48 సీట్లు మాత్రమే వస్తాయని ఎగ్జిట్ పోల్‌లో అంచనా వేశారని అయితే అందుకు విరుద్ధంగా 88 స్థానాలు కైవసం చేసుకుని సత్తా చాటినట్లు గుర్తు చేశారు. మూడవ తేదీ ఫలితాల్లోనూ ఇది రిపీట్ అవుతుందని తమకు 71 నుంచి 81 వరకు స్థానాలు వస్తాయని మంత్రి తెలిపారు. కొందరు మేధావులు, ఒక టీవీ ఛానల్ ఈ మేరకు సర్వే నిర్వహించిందని ఆయన అన్నారు. తాము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తమకు మరోసారి పట్టం కట్టేలా చేస్తున్నాయన్నారు. బిజెపి మత రాజకీయాలు, కాంగ్రెస్ కుల రాజకీయాలు చేస్తోందని తమ పార్టీకి సీఎం కేసీఆర్ కుల మత రాజకీయాలు అవసరం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థులను హైదరాబాదులో ఉంచే ధైర్యం లేక వారిపై అప నమ్మకంతో బెంగుళూరుకు తరలిస్తున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీ అధిష్టానంగా ఉంటే ఇప్పుడు పక్కనే బెంగళూరు రూపంలో మరో అధిష్టానం జత అయిందని... కర్ణాటక డిప్యూటీ సీఎం శివకుమార్ చేతిలో తెలంగాణ కాంగ్రెస్ కీలుబొమ్మగా మారింది అన్నారు. తెలంగాణకు మిగతా 2లో

## ఈవీయంలు భద్రం

### - పోలింగ్ ఈవీయంలు చిట్యాల మార్కెట్ యార్డ్ గోదాములోని స్ట్రాంగ్ రూంలో భద్రం

### - జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** నవంబర్ 30న వనపర్తి నియోజకవర్గంలో 296 పోలింగ్ కేంద్రాలకు వాడిన ఇవీయమ్‌లను ప్రిసైడింగ్ అధికారులతో తీసుకొని స్ట్రాంగ్ రూంలో భద్రపరచడం జరిగింది. కట్టుదిట్టమైన భద్రతా దళాల నిఘాలో ఇవీయం లు భద్రంగా ఉన్నాయని, స్ట్రాంగ్ రూం ముందు సి సి కెమెరాలు ఏర్పాటు చేసి వాటి ఫుటేజ్ అక్కడే పక్కన ఉన్న భవనంలో పెట్టడం జరిగింది. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈవియం ఫుటేజ్ ఉన్న భవనం లో ఉండి నిరంతరం పర్యవేక్షణ చేసుకునే విధంగా వసతి సౌకర్యం కలించడం జరిగిందని ఆయన తెలిపారు.

సూర్య
www.suryaa.com
శనివారం
2 డిసెంబరు 2023

## ' కూలీ ' ముంచేదెవరిని తేల్చేదెవరిని

(మొదటి పేజీ తరువాయి)

తెరిచేదాకా  నేతలకు పజిల్‌గానే మారుతున్నాయి.

***ప్రాపకానికి, బకాయిల వసూళ్లకు..***

గెలిచిన తర్వాత నేతల రాజకీయ వ్యూహాలు మార్చుకుంటూ రావడం సర్వసాదారణం గ్రామ మండలస్థాయి నాయకులు సైతం నేతలకన్నా తామేం తక్కువ అన్న విధానంతో ముందుకు సాగుతున్నారన్న టాక్ ఉంది. తమ గ్రామంలో మెజిరిటీ తక్కువచ్చిందని చెపితే తమనేత వద్ద పరపతి ఎక్కడతగ్గుతుందోనన్న ఆలోచనతో తాను ఎంతగానో కష్టపడ్డానని గ్రామంలోని లేదా మండలంలోని ఫలానా వ్యక్తి వల్ల ఈ నష్టంజరిగిందన్న విషయాన్ని నాయకుని వద్ద ఎస్టాబిలిస్‌చేసేందుకు యత్నిస్తున్నారు. ఇదే క్రమంలో ఎన్నికల సమయంలో పెట్టిన ఖర్చు బాపతు బకాయిలు ఏమైనా వుంటే కౌంటింగ్‌లోపే వసూలు చేసుకుని బయట పడేందుకు కూడా క్రింది స్థాయి నేతలు ఉన్నారంటున్నారు.

## ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

పొందాలన్నారు. వారు ఇచ్చిన పేర్ల ద్వారా ఇచ్చిన ఐడి కార్డులు ఉన్నవారినే లెక్కింపు కేంద్రంలో అనుమతి ఇస్తారని తెలిపారు. 3వ తేదీ ఉదయం ఏడు గంటలకు ఏజెంట్లు చేరుకొని వారు స్థానాలలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాస్, ఆర్.డి.ఓ చంద్రకళ, అదనపు ఎస్పి రవి, గద్వాల రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల తలరాత తేలేది రేపే

(మొదటి పేజీ తరువాయి)

తేటతెల్లం కానుంది. ఓటర్ తీర్పుపై అభ్యర్థుల భవిష్యత్తు ఆధారబడింది. ఉదయం 8 గం॥లకు మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మొదలైతుంది. ఆ తర్వాత 8.30ని॥లకు ఈవియం ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. ఓట్ల లెక్కింపు సరలిని బట్టి ఉదయం 10-00 గం॥ల సమయంలోనే తొలి ఫలితం రావచ్చు అని అధికారులు భావిస్తున్నారు. ఓట్ల లెక్కింపు కోసం 49 కేంద్రాలను అందుబాటులో ఉంచారు. జిల్లా ఎన్నికల పరిశీలకులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో రాష్ట్ర ఎన్నికల కమీషన్ సిఈఓ వికాస్ రాజ్ ఇది వరకే సమీక్షలు నిర్వహించారు. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్ నుండి బిఆర్‌యస్ తరపున మంత్రి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నుండి యెన్నం శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నుండి ఎపి మిథున్ రెడ్డిలు పోటీలో ఉన్నారు. అదే విధంగా జడ్చర్ల నియోజవర్గం నుండి సిట్టింగ్ యంఎల్‌ఏ టిఆర్‌యస్ అభ్యర్థి డా॥ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ తరపున టిపిసిసి నాయకుడు అనురుధ్ రెడ్డి, బిజెపి తరపున మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్, దేవరకద్ర నియోజకవర్గం నుండి బిఆర్‌యస్ తరపున యంఎల్‌ఏ ఆల వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ తరపున డిసిసి అధ్యక్షుడు జి. మధుసుదన్ రెడ్డి, బిజెపి తరపున కొండా ప్రశాంత్ రెడ్డి పోటీలో ఉన్నారు. ఈ జిల్లాలో ప్రముఖులు ఎన్నికల రంగంలో ఉండడం వల్ల ఎవరు గెలుస్తారో అనే ఉత్కంటత నెలకొంది.

## వనపర్తి నియోజకవర్గంలో కౌంటింగ్ సిబ్బంది రెండవ రాండమైజేషన్ విజయవంతం

### - జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** డిసెంబర్ 3 న జరిగే కౌంటింగ్ నిర్వహణకు కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వ్ లను వనపర్తి నియోజకవర్గ సాధారణ పరిశీలకులు సోమేష్ మిశ్రా, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ సమక్షంలో శుక్రవారం చిట్యాల ఏఎంసి గోదాంలో ఆన్లైన్ వెబ్ ద్వారా రెండవ ర్యాండమైజేశన్ పూర్తి చేశారు. దీనితో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి కౌంటింగ్ సిబ్బంది కేటాయింపు పూర్తి అయినట్లు కలెక్టర్ తెలిపారు. రెండవ ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బందికి 14 టేబుల్స్ కోసం సిబ్బందిని కేటాయించడం జరుగుతుందన్నారు. 20 శాతం అదనపు సిబ్బంది తో కలుపుకొని 22 కౌంటింగ్ సూపర్వైజర్లు, 25 కౌంటింగ్ అసిస్టెంట్లు, 23 మైక్రోబ్జర్వర్లు కౌంటింగ్ టీం ఉంటుందని తెలియజేశారు. నోడల్ అధికారులు, ఈ.డి.యం. విజయ్, ర్యాండమైజేషన్ సందర్భంగా ఉన్నారు.

## హంగ్ ఛాన్సే లేదు.. హ్యాట్రిక్ సీఎం కేసీఆర్..

(మొదటి పేజీ తరువాయి)

వచ్చిన ఆపిల్ సంస్థను బెంగుళూరుకు తరలించుకుపోయారని భవిష్యత్తులోనూ ఇలాంటి అనర్థాలు దాపురించవని గ్యారెంటీ ఏమీ లేదన్నారు. శ్రీకాంతాచారి తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసుకున్నప్పుడు రేవంత్ రెడ్డి ఎక్కడున్నారని ఈ సందర్భంగా మంత్రి ప్రశ్నించారు. తెలంగాణ పోరాటంలో ఏమాత్రం పాత్ర లేని వ్యక్తులు కూడా ఆ అంశంపై మాట్లాడడం సిగ్గుచేటన్నారు. దొంగ హామీలు దొంగ సర్వేలతో ప్రజలను అయోమయానికి గురి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఫలితాలు వెలువడిన తర్వాత తల బొప్పి కడుతుందన్నారు. ఆరు నూరైనా తెలంగాణ హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేస్తారని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పి చంద్రశేఖర్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, జిల్లా గొర్రె కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శాంతయ్య యాదవ్, బి ఆర్ ఎస్ కే వి అధ్యక్షుడు కృష్ణమోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలి

### - పియు రిజిస్టర్ మంగతాయారు




**మహబూబ్‌నగర్ పియు మేజర్ న్యూస్:** శుక్రవారం పాలమూరు విశ్వవిద్యాలయంలో అకాడమిక్ బ్లాక్ లో, ఎన్ఎస్ఎస్ సెల్ మరియు జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీస్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి రిజిస్ట్రార్ గిరిజ మంగా తయారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ఎయిడ్స్ మహమ్మారని సమాజం నుంచి పారదూలాలని, ఎయిడ్స్ వ్యాధి ప్రాణాంతకం అని ఇది ఒక అంటురోగం కాదని అన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహా మేరకు పౌష్టిక ఆహారం తీసుకోవాలని అన్నారు .ప్రతి వ్యక్తి వాళ్ళ జీవిత భాగస్వామితో మాత్రమే లైంగిక సంబంధాన్ని కలిగి ఉండాలని అన్నారు. ఎయిడ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు .డి ఎం హెచ్ ఓ డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ, ఇప్పటివరకు 20వేలకు పైగా ఎయిడ్స్ కేసులు నమోదు అయ్యాయని అన్నారు .200 మందికి పైగా ఆసరా పింఛన్లు అందుతున్నాయని ఈ సంవత్సరము థీమ్ "లెట్ కమ్యూనిటీస్ లీడ్' సంఘాలుగా నడిపించనివ్వండి అని విద్యార్థులు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో వ్యాసరచన ,చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ ,డాక్టర్ భాస్కర్ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జరీనా బేగం, పీడీఏ అండ్ సి డాక్టర్ శంకర్, డి ఐ ఓ డాక్టర్ జి తిరుపతి రావు, డి ఈ ఎం ఓ మరియు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జీవన్ ,ప్రోగ్రాం ఆఫీసర్స్ రవికుమార్, డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్, గాలన్న ,ఈశ్వర్, జ్ఞానేశ్వర్, డాక్టర్ చిన్నాదేవి, వెంకటేష్, రామ్మోహన్, డాక్టర్ జంగా విశ్వనాథ్, హెచ్ ఓ డి కర్ణాకర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కున్సీ లో శుక్రవారం భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సోమ శేఖర్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్టిన రోజు సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల సినియార్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మజ్జిగ సురేష్,మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప, రాఘవేంద్ర , ఎంపిటిసి కొంకల్ వెంకటేష్, రాజు గౌడ్ , ఉసెనప్ప,కుర్వ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పియులో బాషఉత్సవ్ నిర్వహణ




**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయంలోని ఉపాధ్యాయ విద్యా కళాశాలలో శుక్రవారం (ఎన్ సి టి ఈ) ఆదేశాల మేరకు భారతీయ భాషా ఉత్సవ్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బషీర్ అహ్మద్ మాట్లాడుతూ, భారతీయ భాషల గొప్పదనం, లిపి, ప్రత్యేకతలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల హెడ్ జంగం విశ్వనాథ్ మరియు అధ్యాపకులు కరుణాకర్, ఆంజనేయులు, వినోద్, జయ నాయక్, విజయలక్ష్మి లు పాల్గొని వారి సందేశాలను వినిపించారు.

# స్ట్రాంగ్ రూంల చుట్టూ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు

## జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి





పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 01)፥ శాసనసభ ఎన్నికల నిర్వహణ అనంతరం ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల చుట్టూ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. శుక్రవారం పరిగి మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ తో కలిసి స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ పరిగి లోనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈవీఎంలను ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల చుట్టూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇక్కడ కూడా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూమ్ చుట్టూ నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీస్ అధికారులకు పలు సూచనలు అందజేశారు.

# ఎయిడ్స్ అంటువ్యాధి కాదు

**-ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి**

**-కళాశాల మెడికల్ సూపరిండెంట్ రామకృష్ణారెడ్డి**






చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 1) ః ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని, వ్యాధి సోకితే మందులతో నయమైవుతుందని పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాల మెడికల్ సూపరిండెంట్ రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్నం మహేందర్‌రెడ్డి వైద్య కళాశాల బృందం, మెడికల్ విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులతో చేవెళ్ల ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఎయిడ్స్ వ్యాధి ప్రాణాంతకమైన వ్యాధి అయినప్పటికి పౌస్టికాహారం తీసుకుంటూ వైద్యుల సూచన మేరకు మందులు వాడితే జీవితాకాలాన్ని పెంచుకోవచ్చాన్నారు. ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సుఖవ్యాధుల భారీన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎయిడ్స్ రోగుల చికిత్స కోసం తమ ఆసుపత్రిలో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యాధి సోకినవారిని చిదరించుకోవద్దని, అమార్యదగా ప్రవర్తించవద్దని, వారికి దైర్యం చెప్పాలని సూచించారు. కళాశాలలో ప్రత్యేక విభాగం అందుబాటులో ఉందని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన రావాలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల హెచ్‌వోడి డాక్టర్ ఆశోక్‌బాబు, వైస్ ప్రిన్సిపల్ డా.రాజేశ్వర్‌రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పవిత్ర, విష్ణు, వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తాండూరు నుండి పరిగికి తరలించిన ఈవీఎం (ఓట్ల)మెషీన్‌లు

**-స్ట్రాంగ్ రూమ్‌లకు తరలిన ఈవీఎం మెషీన్‌లు**

**-ఎమ్మెల్యే అభ్యర్థుల భవిష్యత్తు ఈ మెషీన్‌లలోనే**



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 01)፥ వికారాబాద్ జిల్లా తాండూరు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన ఈవిఎం మెషిన్ లు శుక్రవారం నాడు తాండూరు నుండి పరిగి కేంద్రానికి తరలించారు.తాండూరుకు సంబంధించిన ఓట్ల లెక్కింపు రేపు ఆదివారం పరిగిలో జరగునున్న విషయం తెలిసిందే. తాండూరు నియోజికవర్గంలో మొత్తం రెండు వందల అరవై తొమ్మిది పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆయా కేంద్రాల్లో ఈవిఎం,వివి ప్యాట్ మెషీన్ లు ఏర్పాటు చేశారు. వీటితో పాటు అదనంగా మరో 107 మెషీన్ లను అందుబాటులో ఉంచారు.రెండు రోజుల క్రితం అనగా గురువారం నాడు ఎన్నికల పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే.ఈ పోలింగ్ కు సంబంధించిన ఈవిఎం,వివి ఫ్యాట్ లను తాండూరు పట్టణంలోని సైంట్ మర్ఫ్స్ హై స్కూల్ లో భద్రపరిచారు.ఈ భద్రపరిచిన మెషీన్ లను నిన్న శుక్రవారం ఉదయం భారీ పోలీసు బందోబస్తు మధ్య పరిగి పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం లో ఏర్పాటు చేసిన కేంద్రానికి తరలించారు.ఆయా పార్టీల ఏజెంట్ ల తో కూడి వివిధ శాఖల అధికారుల సమన్వయంతో భారీ బందోబస్తు మధ్య వాహనాల్లో పరిగికి తరలించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఊహించిని మెజార్టీతో వీర్లపల్లి విజయం తథ్యం

▶▶ తెలంగాణలో నియంత పాలనకు చరమగీతం పాడేరోజులు ఆసన్నమయ్యాయి

▶▶ ఈనెల 3న వెలువడే ఫలితాలతో షాద్‌నగర్‌లో వీర్లపల్లి భారీ మెజార్టీతో గెలుపొందనున్నారు

▶▶ సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్



కొత్తూరు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 01): షాద్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ 20 వేలకు పైచిలుకు మెజారిటీతో గెలుపొందడం తథ్యమని కొత్తూర్ మండలం ఎస్.బి.పల్లి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో నియంత పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా కాంగ్రెస్ కు మద్ధతివ్వడంతో వీర్లపల్లి శంకర్‌కు ఊహించిన దానికంటే అధిక మెజార్టీని ఇవ్వడం ఈనెల 3న తేటతెల్లమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు కొత్తూర్ మండలం ఎస్.బి.పల్లిలో అంబటి ప్రభాకర్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఓటింగ్‌శాతం పెరిగి కాంగ్రెస్‌కు అనుకూలంగా మారిందని తెలిపారు. తెలంగాణలో కొనసాగిన కుటుంబపాలనకు విసుగెత్తిన అన్నివర్గాల ప్రజలు అధిక మెజార్టీ కాంగ్రెస్ పార్టీ ని కోరుకుంటున్నారన్నారు.వీర్లపల్లి విజయంతో షాద్‌నగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడంతో పాటు రాష్ట్రంలోనూ మెజార్టీ సీట్లను కైవసం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడం తథ్యమని అంబటి ధీమా వ్యక్తం చేశారు.

# అంత్యక్రియలకు ఎస్‌కేఆర్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



మర్పల్లి, మేజ్‌న్యూస్ (డిసెంబర్ 01)፥ దామస్తపూర్ గ్రామంలో అంతారం సమ్మయ్య కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్‌కేఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, కాంగ్రెస్ నాయకులు కొండల్ రెడ్డి అనుచరులో అంత్యక్రియల ఖర్చుకోసం రూ. 5000 వేలు అందించారు. ఆ డబ్బులను దామస్తపూర్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ నాయకులు మృతుని కుటుంబానికి అందజేశారు.

# బైక్ అదుపుతప్పి ఒకరికి గాయాలు

★మక్తమాధారం గేటు వద్ద ఘటన – క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించిన కుటుంబీకులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 01): కడ్తాల్ మండలం మక్తమాధారం గేటు వద్ద బైక్ అధుపుతప్పి ఓ గాయపడ్డ ఘటన శుక్రవారం ఉద యం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు తల కొండపల్లి మండలం చంద్రధన గ్రామానికి చెందిన మురహరి బైక్‌పై కడ్తాల్ వైపు వెళుతుండగా మక్తమాధారం గేటు మూలమలుపు వద్ద బైక్ అధుపు తప్పి తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు మురహరిని చికిత్స నిమిత్తం కడ్తాల్‌కు తరలించారు.

# ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## - ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలోఎన్ ఎస్ ఎస్ యూనిట్స్ 1,2,3,4 మరియు జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎయిడ్స్ పై ఒక అవగాహన సదస్సును బిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ నేపథ్యం రాక్ ద రిబ్బన్ మరియు అందరికీ ఎయిడ్స్ పరీక్ష మరియు సమానత్వం అను ప్రపంచ ఆరోగ్య సంస్థ నినాదం అందరూ పాటించాలని తెలిపారు. ఆంటీ రెట్రో వైరల్ డ్రగ్స్ వినియోగంతో ఈ వ్యాధిని ఎదుర్కోవచ్చు అని ఉపన్యసిస్తూ ఒకప్పటిలా హెచ్ఐవి లేదా ఎయిడ్స్ మరణ శాసనం కాదు ఇప్పుడిది మధుమేహం, అధిక రక్తపోటు, వంటి దీర్ఘకాలికల సమస్యల మాదిరిగా సమర్థంగా నియంత్రించుకో గల జబ్బుగా మారిపోయింది గత 10 ఇయర్స్ లో దీని బారిన పడుతున్న వారి సంఖ్య మరణాలు తగ్గుతూ వస్తున్నాయి కూడా ఇది మంచి మార్పే అయిన దీన్ని పూర్తిగా నిర్మూలించాలన్న సంకల్పం మాత్రం నెరవేరటం లేదు ప్రపంచవ్యాప్తంగా 3.84 కోట్ల మంది హెచ్ఐవి తో జీవిస్తున్నారని అంచనా వీరిలో సగానికి పైగా మంది మహిళలు, బాలికలే ఆందోళనకరమైన విషయం ఏమిటంటే వీరిలో సుమారు 15% మందికి తమ జబ్బు ఉన్న ట్లే తెలియకపోవడం అన్నారు. దేశంలో సుమారు 24 లక్షల మంది హెచ్ఐవి తో బాధపడుతున్నారు. తెలంగాణలో 1.55 లక్షలు హెచ్ఐవి ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇది ప్రాంతాలు వర్గాల వారిగా వేరువేరుగా భిన్నంగా కనిపిస్తుంది. ముఖ్యంగా సెక్స్ వర్కర్లు మగ స్వలింగ సంపర్కులు సూదులతో మాదకద్రవ్యాలు తీసుకునేవారు లింగమార్పిడి చేయించుకున్న వారు ఖైదీల వంటి వారిలో కేంద్రీకృతమై ఉంది వీరితో సన్నిహితంగా మెలిగే లైంగిక భాగస్వాములకు దీని ముప్పు పొంచి ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా మొత్తం హెచ్ఐవి కేసుల్లో 70% వీరిలోనే కనిపిస్తుంది ముప్పు ఎక్కువగా గల వారికి సన్నిహితంగా ఉండే వారి నుంచే సాధారణ ప్రజలకు హెచ్ఐవి వ్యాపిస్తుండటం గమనించడమైనది. ఈ వైరస్ ను సమర్థవంతంగా తిప్పికొట్టే ఏఆర్టి మందులు అందుబాటులో రావటంతో ఉధృతి బాగా తగ్గిపోయిన మాట నిజమే కానీ పూర్తిగా తోక ముడువలేదు ప్రపంచాన్ని వనికిస్తూనే ఉంది కొన్ని వర్గాల్లో కొన్ని ప్రాంతాల్లో ఇదింకా ప్రవళంగానే ఉంది ఒక్క గత సంవత్సరంలోనే కొత్తగా 15 లక్షల మందికి వ్యాధి సోకటం గమన ఉంచడమైనది .ప్రస్తుత సమాజం కొత్త పోకడలు పోతుంది స్వలింగ సంపర్కం, మాదకద్రవ్యాల వాడకం రోజురోజుకీ ఎక్కువ అవుతూ వస్తున్నాయి. హెచ్ఐవి వ్యాప్తికి కారణమయ్యే ఇలాంటి ధోరణలో ఎప్పటికైనా ప్రమాదమే అప్రమత్తంగా లేకపోతే అతను చూసి కాటేస్తుంది ముఖ్యంగా నేటితరం తెలుసుకొని ఉండటం అవసరం అలాగే ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించడం యువత బాధ్యత అని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు.



ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా జంతుశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ బి మధుసూదన్ మాట్లాడుతూ ,ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపుమేరకు 1988 నుండి ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 1వ తేదీని ప్రపంచ ఎయిడ్స్ దినంగా పాటిస్తున్నాం. ఎయిడ్స్ అంటే ఏమిటి, ఈ వ్యాధి ఎలా సంక్రమిస్తుంది, దీని అరికట్టేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, తదితర అంశాలను ప్రజలందరికీ తెలియజేసి వారిని జాగ్రత్త చేయడమే ఈరోజు ముఖ్య ఉద్దేశం అంటూ ముఖ్యంగా హెచ్ఐవి వ్యాపించే మార్గాలు రక్తం, వీర్యం, జననంగా స్రావాల వంటి శరీర ద్రవాల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. హెచ్ఐవి సోకిన చాలాకాలం వరకు ఎలాంటి లక్షణాలు కనిపించవు. దీన్ని తొలి దశలో గుర్తించటానికి ఏకైక మార్గం రక్త పరీక్షే హెచ్ఐవి ముప్పు ఎక్కువగా ఉన్నవారితో లేదా హెచ్ఐవి సోకిన వారితో అనరక్షిత సంభోగంలో పాల్గొన్నవారు , వైరస్ సోకినట్లు తెలిస్తే వెంటనే చికిత్స ఆరంభించాలి. దీంతో తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవటమే కాదు ఇతరులకు వైరస్ సంక్రమించకుండానే నివారించుకోవచ్చు ఇది అందరి సామాజిక బాధ్యత అని గమనించాలి .ఎయిడ్స్ సోకేందుకు ముఖ్య కారణాలను రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు తెలిపారు ముఖ్యంగా హెచ్ఐవి బారిన పడిన వారిని సమాజంలో చిన్నచూపు చూడకుండా మానవతా దృక్పథంతో గౌరవించాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ శ్రీ వాణి, ఇమ్మానుయేల్, డాక్టర్ ఎం ప్రవీణ్ కుమార్, విద్యార్థులు సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు పూర్తి

**-పోలింగ్ ప్రశాంతం -దత్త కళాశాలలో కౌంటింగ్ -జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష**

**నారాయణపేట, మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా స్వేచ్ఛగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కోయ శ్రీ హర్ష వెల్లడించారు. గురువారం జరిగిన పోలింగ్ సందర్భంగా నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాలలో ఉదయంనుంచే ఓటర్లు పెద్ద ఎత్తున బారులు తీరి నిలబడి ఉత్సాహంగా ఓటింగ్ లో పాల్గొన్నారని తెలిపారు. నారాయణపేట నియోజకవర్గ పరిధిలో 78.36%, మక్తల్ 77.13% ఓటు వేయడం జరిగిందని పేర్కొన్నారు. 554పోలింగ్ కేంద్రాలలో జిల్లా యంత్రాంగం, పోలీసుల సహకారంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగిందని పేర్కొన్నారు. ఓటర్లను చైతన్యవంతం చేసే కార్యక్రమాలలో భాగంగా, ప్రజల్లో ఓటు యొక్క ఆవశ్యకతను వివరించడం జరిగిందన్నారు. యువతకు సంబంధించిన మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. . ఇక పోలింగ్ ప్రక్రియను నిరంతరం క్షణక్షణం పర్యవేక్షణ గావించడానికి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నియోజకవర్గం వారీగా వెబ్ కాస్టింగ్ ఏర్పాటుచేసి పర్యవేక్షణ గావించడం జరిగిందని, ఏ చిన్న లోటుపాట్లు ఉన్నా కూడా వెంటనే గుర్తించిన అధికారయంత్రాంగం ఎప్పటికప్పుడు సరిచేయడం జరిగిందని పేర్కొన్నారు. మైక్రో అబ్జర్వర్లను నియామకం గావించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు నారాయణపేట జిల్లాలో శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను అందరి సహకారంతో విజయవంతం చేయగలిగామనీ...ఇందుకుగాను సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈవీయంలను గట్టి భద్రత నడుమ గురువారం రాత్రి వరకు దత్త కళాశాలకు తరలించడం జరిగిందన్నారు. జనరల్ పరిశీలకులకులు బీపీ చౌహాన్ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ సీల్ వేసి మూసి వేయడం అయినదని తెలిపారు. ఈనెల 3న ఎన్నికల లెక్కింపు కొరకు దత్త కాలేజీ లో కౌంటింగ్ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇట్టి సమాచారాన్ని సీఈవో అధికారికి పంపినట్లు కలెక్టర్ తెలిపారు. లెక్కింపు కేంద్రంలో మూడంచల భద్రత ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు పర్యవేక్షణలో జరుగుతుందని ఇందుకుగాను భారి కెడ్లు ఇతర ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వమే రాబోతుంది

## : జెడ్పిటిసి కెవిఎన్ రెడ్డి



**వంగూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే రాబోతుందని జెడ్పిటిసి కె.వి.ఎన్.రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ బిజెపిలను ను కాదని కాంగ్రెస్ పార్టీకే మెజార్టీ కట్టబెట్టారని అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఎగ్జిట్ పోల్ సర్వేలన్నీ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మెజార్టీ చెబుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని దీంతో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారం ప్రజలకు ఇచ్చిన హామీలు 6 గ్యారంటీ లను వెంటనే అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండిత్ రావు ఉపసర్పంచ్ వేమారెడ్డి కృష్ణారెడ్డి చందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో సిల్వర్ మెడల్స్ సాధించిన కొత్తకోట విద్యార్థులు



**కొత్తకోట మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో శుక్రవారం నిర్వహించిన ఆల్ ఇండియా కరాటే పోటీల్లో కరాటే మాస్టర్ అబ్దుల్ నబీ ఆధ్వర్యంలో నివేదిత కాన్సెప్ట్ స్కూల్ కొత్త కోట కు చెందిన విద్యార్థులు శ్రీ వల్లభ (5వ తరగతి) ఆదిత్య వర్ధన్ (3వ తరగతి) విద్యార్థులు పోటీలో పాల్గొని సిల్వర్ మెడల్స్ సాధించారని మాస్టర్ అబ్దుల్ నబీ తెలిపారు. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రయ్య, ఏఓ. బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ వీణ, ఉపాధ్యాయు బృందం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంలో క్లబ్ మాస్టర్స్ జాఫర్ సాదిక్, జి. హరీష్ యాదవ్, మంజునాథ్, ఇంతియాజ్, సుమ, వడ్డే శివరాజ్, కురుమూర్తి , పాల్గొన్నారు.

## కోటిలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు





**కొత్తకోట మేజర్న్యూస్:** కొత్తకోట మండల పరిధిలోని కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శ్రీ కోటిలింగేశ్వర దత్త దేవస్థానములో నూతనంగా ప్రతిష్టిస్తున్న కోటి శివలింగాల ప్రతిష్టలో బాగంగా శుక్రవారం ఐదవ రోజు కోటిలింగాల ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. మొదట రుద్రహెూమంతో ప్రారంభమై 20 శివకోటి యంత్రాలకు రుద్రాభిషేకం నిర్వహించి అట్టి శివకోటి యంత్రాలను భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ స్వహస్తాలతో ప్రతిష్ట చేసుకొన్నారు. ఈ ప్రతిష్ట కార్యక్రమం కార్తీకమాసం నుంచి మాసశివరాత్రి వరకు పదిహేను రోజులపాటు ప్రతిరోజు జరుగుతుందని ఆలయ నిర్వాహకులు శేఖరయ్య తెలిపారు. పూజలో పాల్గొన్న భక్తులకు ఆలయ ధర్మకర్త మహేశ్వర్ భక్తులకు తీర్థప్రసాదాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఆర్థిక సహాయం అందజేత



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కందూరు గ్రామానికి చెందిన రాములు, నవీన్, రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ శుక్రవారం 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కందూరు ఉపసర్పంచ్ శంకర్, ఆర్టిసి రాములు, దాసు, బాలకృష్ణ, నాగరాజు, మంగనూరు శేకర్, తిమ్మన్న, పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు హెచ్.ఐ.వి. పైన అవగాహన కలిగి ఉండాలి



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్న్యూస్ :** ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా నాగార్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మరియు రెడ్ క్రాస్ సొసైటీ నాగర్ కర్నూల్ జిల్లా శాఖ %ఆ% మదర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సహకారంతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డా.వెంకట్ దాస్ హాజరయ్యారు. ఈ సంద్భంగా జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకట్ దాస్ గారు మాట్లాడుతు.. ఎచ్.ఐ.వి. వ్యాది పైన ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అవగాహణ ద్వారా మాత్రమే ఎయిడ్స్ వ్యాది నియంత్రణ సాధ్యమని సూచించారు. ఆశా కార్యకర్తలు ఏ.ఎన్.ఎమ్.లు వ్యాది గ్రస్తుల సమాచారాన్ని గోప్యత పాటిస్తూ లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ప్రభుత్వ ఆసుపత్రిలోనీ ఐ.సి. టి.సి. సెంటర్ లో నాణ్యమైన మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సంద్భంగా ఎయిడ్స్ నియంత్రణకు వైద్య అధికారులు సిబ్బంది, రెడ్ క్రాస్ సభ్యులు మరియు ఆశా కార్యకర్తలు మదర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఉద్యోగులతో ఎయిడ్స్ నియంత్రణకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారి డా. నారాయణ స్వామి, జిల్లా ఉప మలేరియా అధికారి శ్రీనివాసులు, రెడ్ క్రాస్ సెక్రటరీ సి.రమేష్ రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ డి.కుమార్, ఎమ్.పి.ఎచ్. ఓ. విద్య సాగర్, కేశవులు, నరసింహ, రమాదేవి, చంద్రకల, మదర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మేనేజర్ విజయలక్ష్మి, ఎచ్ .ఐ.వి. కౌన్సిలర్స్ గుర్నాథ్,శివశంకర్, రేనయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ బాధితులకు అండగా నిలవండి

## - న్యాయమూర్తి గంట కవితాదేవి




**గద్వాల మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరు ఎయిడ్స్ బాధితులకు అండగా నిలవాలని, వారికి ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవితాదేవి అన్నారు. అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో నాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎయిడ్స్ బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఎయిడ్స్ బాధితులు ధైర్యంగా ఉండాలని, భయపడవద్దన్నారు. ఈ సందర్భంగా వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను, వారి బృందాన్ని న్యాయ మూర్తి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ శశికళ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సిద్దప్ప, జిల్లా ఆసుపతి సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్, డీఈఓ సిరాజుద్దీన్, డిఆర్డీఓ కాంతమ్మ, డిడబ్ల్యూఓ. ముషాయిదాబేగం, ప్రోగ్రాం అసిస్టెంట్ క్రిష్ణసాగర్, జిల్లా సివిల్ సప్లయ్ అధికారిణి రేవతి, ప్రభుత్వ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీపతినాయుడు, ఎన్జీవోలు, ఓఎల్ఎస్ఏ సిబ్బంది, ఆశ వర్కర్లు, ల్యాబ్ టెక్నిషియన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీచుపల్లి శ్రీ కోదండ రామాలయం నందు రాముల వారి కళ్యాణం




**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాఎర్రవల్లి మండలంలోని బీచుపల్లి పుణ్యక్షేత్రం శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమును శ్రీదత్తు స్వామి భువనచంద్ర భానుమూర్తి నిర్వహించారు. స్వామివారి కళ్యాణం కు విచ్చేసిన భక్తులకు దేవాలయమునకు విచ్చేసిన భక్తులకు గోపాల్ దిన్నె మాణిక్యమ్మ సత్యం గోవింద దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రములు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ మేనేజర్ సురేంద్ర రాజు తెలియజేశారు.

సూర్య

శనివారం
2 డిసెంబర్ 2023

# గెలుపా...ఓటమా?

రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 1):

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎవరు గెలుస్తారు.? విజయావకాశాలున్నాయా? ఏ వర్గం ఓట్లు ఎవరికి అనుకూలం.? ఇదే రాజేంద్రనగర్ లో జరుగుతున్న ప్రధాన చర్చ..పోలింగ్ ముగిసినది. తరవాయి ఆయా పార్టీల అభ్యర్థులు , నాయకులు , కార్యకర్తలు అంచనాల్లో మునిగి తేలుతున్నారు. ఆయా మండలాలు,సర్కిల్ వారీగా పోలైన ఓటింగ్ శాతం ఆధారంగా లెక్కలేస్తున్నారు.గెలుపోటముల విషయంలో బేరీజు వేసుకుంటున్నారు.ఓ వైపు పైకి గెలుస్తామని ధీమాను వ్యక్తం చేస్తున్నా..లోపల మాత్రం ఈ నెల 3న వెలువడే ఫలితాలపైనే ఆశలు పెట్టుకుంటున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం హోరాహోరీగా కొనసాగించిన ఎన్నికల ప్రచారం మొదలు పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్ల తీరుని బట్టి ఏ పార్టీకి ఎన్ని ఓట్లు పడుతాయనే అంచనాలతో ఓట్ల లెక్కలేస్తున్నారు.కూడికలు తీసివేతలతో గెలుపు అంతరాన్ని నిర్ణయిస్తున్నారు.మరోవైపు టీవీల్లో వచ్చిన ఎగ్జిట్ పోల్స్ కొంతమందిలో ఆశలు నింపగా... మరికొందరు అభ్యర్థులను నిరాశలో పడేశాయి..★ ఎవరి లెక్కలు వాళ్లవే..! రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని సర్కిల్ పరిధిలోని 5 డివిజన్లు,శంషాబాద్ లో 25 గ్రామపంచాయతీలు,1 మున్సిపాలిటీ ,మణికొండ, నార్సింగి మున్సిపాలిటీలు, బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలో ఎవరికి వారుగా ప్రధాన పార్టీల నాయకులు తమకే విజయావకాశాలున్నాయని చెప్పేస్తున్నారు. గత ఎన్నికల్లో పార్టీల వారీగా వచ్చిన ఓట్లను పరిగణనలోకి తీసుకుంటూనే ఈసారి ఏ గ్రామాలు, డివిజన్లతో ఎవరికి ఓట్లు పెరిగాయి.? తగ్గాయి.? అనే విశ్లేషణలు చేసుకుంటున్నారు. ఊరూవాడల్లో ఎక్కడ ఇద్దరు గుమిగూడినా...ఏ నాయకుడిని పలకరించినా ఎవరు గెలుస్తారనే చర్చనే విపరీతంగా జరుగుతోంది. ఫోన్లలో సన్నిహితులు, ఇతర కార్యకర్తలను పలకరిస్తూ గెలుపు ఓటముల గురించే అందరూ ఆరా తీయడం వినిపిస్తోంది. ఏవర్గం వారు తమకు అనుకూలంగా ఓటు వేసే అవకాశముందని తెలుసుకుంటూనే ఎవరు ప్రతికూలంగా వ్యవహరించారనే విషయాలపై అనుచరులతో ముఖ్య నాయకులు చర్చిస్తున్నారు. ఫలితాల తీరుపై అంచనాలను రూపొందిస్తున్నారు.రాజేంద్రనగర్ లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ,బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్ ల మధ్యత్రిముఖ పోరు కనిపించడంతో ఎవరు ఎవరి విజయావకాశాల్ని దెబ్బతీస్తారనే చర్చ ఊపందుకుంది.ముఖ్యంగా మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు విజయం తమనదంటే తమదేనని ద్వితీయ శ్రేణి నాయకులకు భరోసానిస్తున్నారు. కార్యకర్తల్లోనూ ధైర్యాన్ని నింపే విధంగా ముఖ్య నాయకులు మాట్లాడుతున్నారు. 3వ తేదీ ఫలితాల దాకా వేచి చూద్దామని చెబుతూనే శ్రేణుల్లో ఆశావహ దృక్పథాన్ని పెంచుతున్నారు. ★ ఎక్కడెక్కడ తారుమారు..పోలింగ్ శాతం అనుకున్నంతగా పెరగకపోవడంతో తగ్గిన పోలింగ్ సరళి ఎవరిని ఇబ్బంది పెడుతుందనే విషయమై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ సారి ఎన్నికలు జరిగే నాటికి భారాస ఎమ్మెల్యే ఉన్నారు. దీంతో ఈసారి మిగతా పార్టీలు తమ గెలుపు అవకాశాలు పెరుగుతాయనే ధీమాతో ఉన్నట్లు తెలుస్తోంది. అధికార భారాస ఈ ఎన్నికల్లో సైతం గెలుస్తామని విశ్వాసాన్ని వ్యక్తం చేస్తోంది. దీంతో అన్ని పార్టీలు ఉన్నపళంగా ఆయా పోలింగ్ కేంద్రాల వారీగా నమోదైన ఓట్ల ఆధారంగా లెక్కలేస్తున్నాయి. ఓటింగ్ శాతాన్ని బట్టి తమ అభ్యర్థికిపడే అవకాశమున్న ఓట్లు.. ప్రత్యర్థులకు లభించే మద్దతుపై అవగాహనకు వస్తున్నారు.

## అయ్యప్పమాలధారణ భక్తులచే అన్నదాన ప్రభువుకు సన్మానం



నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 01): నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్పస్వామి ఆలయం మాలధారణ భక్తులు, గురుస్వాముల శరణు ఘోషతో మారుమ్రోగింది. ఆలయాన్ని మండల పరిధిలోని తాటిగడ్డ తాండకు చెందిన వార్డుసభ్యులు జటావత్ శ్రీనునాయక్ దంపతులు సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాలధారణ భక్తులకు శ్రీనునాయక్ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పమాలధారణ గురు స్వాములు హరి జీవన్, బి. సుదర్శన్ గౌడ్, బి. జంగయ్య గౌడ్, జటావత్ లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.



## తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం : మాజీ రాష్ట్ర అధ్యక్షులు బక్కని నర్సింలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 1) ః తెలంగాణలో టీడీపీని బలోపేతం చేయనున్నట్లు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ రాష్ట్ర అధ్యక్షులు బక్కని నర్సింలు అన్నారు.శుక్రవారం చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ

### -దేవునిఎర్రవల్లి టీడీపీ గ్రామ కమిటీ ఎన్నిక

మండల అధ్యక్షుడు పాటి మల్లారెడ్డి ఆధ్వర్యంలో దేవునిఎర్రవల్లి గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలుగుదేశం పార్టీ తెలంగాణలో అభివృద్ధి చెందాలని, ఆంధ్రప్రదేశ్‌లో రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయేలా ఆశీర్వాదించాలని స్వామివారిని వేడుకున్నారు. తెలంగాణలో టీడీపీ పార్టీని గ్రామగ్రామాన బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కమిటీలు వేసి పార్టీని పటిష్టం చేయనున్నట్లు తెలిపారు. కష్టకాలంలో పార్టీ మారకుండా క్రమశిక్షణతో తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న చేవెళ్ల మండల అధ్యక్షులు పాటి మల్లారెడ్డి, మొయినాబాద్ మండల అధ్యక్షులు మాణిక్యంలను శాలువాలతో సన్మానించారు. దేవునిఎర్రవల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు దండ మాణిక్యం, ప్రధాన కార్యదర్శిగా శివరాజులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కాసుల సుభాన్‌గౌడ్, యాదయ్యగౌడ్, పార్లమెంట్ ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి బి.కృష్ణారెడ్డి, బీసీసెల్ అధ్యక్షులు మాణిక్యరెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్01):

యువతి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఇబ్రహీంపట్నం లో నివసించే నవుసు అరుణ జ్యోతి ఆమె చెల్లెలు నవుసు శ్రీలత వయసు 28 సంవత్సరాలు. శ్రీలత తన గ్రామం నుండి ప్రైవేట్ ఉద్యోగం చేయడానికి 6 సంవత్సరాల క్రితం తుక్కుగూడకు వచ్చి నివాసముంటుంది. అప్పుడప్పుడు స్వగ్రామానికి వెళ్లి వచ్చేది.ఈనెల 1న సుమారు 2:30 కి అరుణ జ్యోతి తన చెల్లెలికి ఫోన్ చేయగా ఫోన్ ఎత్తలేదు.దీనితో ఆమె వెంటనే తన చెల్లెలు దగ్గరికి వెళ్లి గదిలో చూడగా అక్కడ కనిపించలేదు.కావున తగు చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## తుల్జాభవాని అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 01) :

బీఆర్ఎస్ పార్టీ మూడవ సారి విజయం సాధించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ తుల్జా భవానీ అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను నాల్గవ సారి ఎమ్మెల్యేగా, బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్త్ం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జి.శివారెడ్డి, గణేష్, గోపాల, ప్రవీణ్, రఘు, విశ్వనాథ్, సునిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 6 వ తేదీన అయ్యప్ప స్వామి మహాపడిపూజ

గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 01) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడ శ్రీశ్రీశ్రీ జ్ఞాన వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో 18 వ పడిపూజను ఈ నెల 6 వ తేదీన నిర్వహించనున్నట్లు రమేష్ స్వామి తెలిపారు. ఈ మేరకు స్వాములు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## మత్తు వైద్యుల సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడిగా రామకృష్ణారెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 1) ః భారతీయ మత్తు వైద్యుల సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడిగా చేవెళ్ల పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కళాశాల సూపరిండెంట్ డా. రామకృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన మత్తు వైద్యుల సంఘం జాతీయ ఎన్నికల్లో భారీ మెజార్టీతో డా.ముదిగంటి రామకృష్ణారెడ్డి గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్‌గా విజయం సాధించారు. గతంలో రామకృష్ణారెడ్డి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా సేవలందించారు. ఆయన భారతీయ మత్తు వైద్యుల సంఘం జాతీయ అవార్డు విజేతగా నిలిచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మత్తుమందు లేకుండా ఎలాంటి ఆపరేషన్లు చేయలేమని, ప్రతి చిన్న ఆపరేషన్‌కు మత్తుమందు ఇస్తేనే ఆపరేషన్ విజయవంతం అవుతుందన్నారు. సర్జరీలు చేసేటప్పుడు రోగికి మత్తుమందు ఇవ్వకపోతే నొప్పి తట్టుకోలేకపోతారని తెలిపారు. మత్తుమందు ఇచ్చి నొప్పి లేకుండా ఆపరేషన్ సురక్షితంగా చేయడానికి వీలుంటుందన్నారు. ప్రతి సర్జరీలో మత్తుమందు కీలకంగా మారిందన్నారు.




## కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన ... కమిషనర్ ఆఫ్ పోలీస్, జిల్లా ఎన్నికల పరిశీలకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 01):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఐదు శాసనసభ నియోజ కవర్గాల పరిధిలో ప్రశాంత వాతా వరణం నడుమ సాఫీగా పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం కట్టు దిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఓట్ల లెక్కింపు కేంద్రాలలోని స్ట్రాంగ్ రూంలకు చేర్చారు.రాచకొండ పోలీస్ కమిషనర్ డి ఎస్ చౌహన్ ,జిల్లా పరిశీలకులు ఎస్.కె.జైన్, పూర్వా గార్గ్, అమన్ మిట్టల్ , తో కలిసి,మేడ్చల్ ?

# ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

▶▶ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం ▶▶ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు మాధురి



కుల్కచర్ల మేజర్ న్యూస్(డిసెంబర్ 01)ః ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పిస్తున్నామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ మాధురి తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె మాట్లాడుతూప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంనిప్రతి సంవత్సరం డిసెంబర్ 1వ తేదీన నిర్వహిస్తారు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన పెంచడం, ఎయిడ్స్ వ్యాధితో మరణించినవారిని స్మరించుకోవడం, ఎయిడ్స్ వ్యాధి హెచ్ఐ.వీ.కి వ్యతిరేకంగా పోరాడడం కోసం ఈరోజును జరుపుతారని ఆమె తెలిపారు. ముఖ్యంగా ఈ వ్యాధిలక్షణాలుహెచ్ఐవీ సోకిన మొదట్లో ఉండే సింప్టమ్స్ ఇవే. జ్వరం, చలి, ఒళ్ళు నొప్పులు, స్కిన్ రాష్, గొంతులో మంట, తల నొప్పి, వికారం, స్టమక్ అప్సెట్, లింఫ్ నోడ్స్ వాపు వంటివి లక్షణాలు సాధారణంగా వచ్చే ఫ్లూ లక్షణాలను పోలి ఉంటాయి కాబట్టి హెచ్ఐవీ అని ఎవరూ అనుమానించరు. తరువాత దశ లో వీటితో పాటూ నైట్ స్వెట్స్, మాటి మాటికీ వచ్చే జ్వరం, నీరసం, వాంతులు, బరువు తగ్గడం, ఓరల్, వజైనల్ ఇన్‌ఫెక్షన్స్ వంటివి కూడా ఉంటాయి. అయితే, టెస్ట్ చేయించుకుంటే తప్ప ఎవరికీ హెచ్ఐవీ ఉన్నట్లు తెలియదు. క్రానిక్ స్టేజ్ హెచ్ఐవీ కూడా ఆంటీ రెట్రో వైరల్ థెరపీ ద్వారా ఎయిడ్స్ స్టేజ్ లోకి వెళ్ళక పోవచ్చు. ట్రీట్మెంట్ ఎంత త్వరగా మొదలైనదన్న దాని మీద ఇది ఆధారపడి ఉంటుం దని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓచంద్ర ప్రకాష్, ప్రశాంతి, శివాని,రత్నలత సుజాత, వెంకటమ్మ,జ్యోతి, జంగమ్మ,మైభమ్మ,ఆశ కార్యకర్తలు, యాదమ్మ యాదమ్మ, పుష్పలత, ఊర్మిల,పుష్పమ్మ పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్‌లోకి ఈవీఎంలు

- స్ట్రాంగ్ రూమ్‌ను సీల్ చేసిన అధికారులు - పరిగిలోని కౌటింగ్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 01)ః శాసనసభ ఎన్నికల సందర్భంగా గురువారం నిర్వహించిన పోలింగ్ అనంతరం కౌంటింగ్ సెంటర్‌కు తరలించిన ఈవీఎంలను కౌంటింగ్ సెంటర్ లోని స్ట్రాంగ్ రూములలో భద్రపరిచారు. శుక్రవారం పరిగి మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్ లో జిల్లాలోని పరిగి, వికారాబాద్, తాండూర్, కొడంగల్ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు, ఎన్నికల పరిశీలకుల సమక్షంలో స్క్రూటినీ నిర్వహించి స్ట్రాంగ్ రూములలో భద్రపరిచి సీల్ చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి నారాయణ రెడ్డి, సాధారణ ఎన్నికల పరిశీలకులు ఆకాష్, సుధాకర్ జయ్లాక్షోలతో పాటు నాలుగు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, విజయ కుమారి, శ్రీనివాసరావు, సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

# కడుమూరు గ్రామంలో శివాలయ వార్షిక మహోత్సవం

- సామూహిక యజ్ఞాలు -పాల్గొన్న నాయకులు భక్తులు





పూడూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 01)ః పరమశివుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని బహుజన నాయకులు బేరి రామచందర్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని కడుమూరు గ్రామంలో వెలసిన శివాలయం మహోత్సవ జాతర ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా సామూహిక హోమాలు పెద్ద ఎత్తున నిర్వహించినట్లు తెలిపారు. స్వామివారికి రుద్రాభిషేకం మహా యజ్ఞాలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం కార్తీక దీపాలంకరణ తో భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రెండవ తారీకు శనివారం రోజు అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు తీర్థ ప్రసాదాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకరాచారి, ఎస్ఎంసి చైర్మన్ వెంకటస్వామి గౌడ్, గ్రామ పెద్దలు విట్టలయ్య గౌడ్, బాలకృష్ణ, వెంకటేష్, శంకర్, కృష్ణ, సురేందర్, రాజు, బేరి శ్రీనివాస్, విష్ణు, రమేష్, గ్రామ పెద్దలు మహిళా సంఘాల సభ్యులు యువజన సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన ... కమిషనర్ ఆఫ్ పోలీస్, జిల్లా ఎన్నికల పరిశీలకులు



మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం, కీసరలోని బోగారం హోలీమేరి ఇంజనీరింగ్ కాలేజీలో కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించినారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... డిసెంబర్ 3వ, తేదీన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని, తెలిపినారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. అన్ని ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అధికారులకు పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది రాకపోకలకు, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలతో ఏర్పాటు చేసిన బారికేడ్లను పరిశీలించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, కౌంటింగ్ టేబుల్స్, ఇతర అన్ని ఏర్పాట్లను నిశితంగా పరిశీలన జరిపారు.. కౌంటింగ్ ప్రక్రియ కు ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా సాఫీగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి , డీసీపీ జానకి, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం

## యువకుడి రిమాండ్



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. అభం శుభం తెలియని మైనర్ బాలికపై లైంగక దాడికి పాల్పడ్డ యువకున్ని బోరబండ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోరబండ పీఎస్ పరిధిలోని సైట్ 3 ప్రాంతంలో 9 సంవత్సరాల బాధిత మైనర్ బాలిక తల్లితండ్రులతో కలిసి నివాసం ఉంటున్నారు. వారి ఇంటి దగ్గరలో ఏపిలోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన సాయికుమార్ 23 నివాసం ఉంటు కార్పెంటర్ పనులు చేస్తుంటాడు. తల్లితండ్రులు పనిపై బయటికి వెల్లడంతో బాధిత బాలిక ఆడుకుంటున్న క్రమంలో బుదవారం రాత్రి నిందితుడు సాయి బాలికను బెదిరించి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైన చెబితే మీ కుటుంబ సభ్యులను చంపేస్తానని బెదిరించి అక్కడ నుండి పారిపోయాడు. బాలిక ఏడ్చుకుంటు కూర్చోవటాన్ని గ్రహించిన ఇరుగుపొరుగు వారు గట్టిగా ప్రశ్నించడంతో అసలు విషయం బయట పడింది. బాలిక తల్లితండ్రుల ఫిర్యాదు మేరకు ఫోక్సో చట్టంపై కేసు నమోదు చేసి బోరబండ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందుతుడు సాయి శ్రీకాకుళంలో ఉన్నాడని సమాచారం తెలియడంతో గురువారం అదుపులోకి తీసుకొని నేడు రిమాండ్‌కు తరలించామని ఎన్స్‌పెక్టర్ విజయ్ తెలిపారు.

# సంపత్ కుమార్ ఎమ్మెల్యే కావాలని శ్రీశైలంకు పాదయాత్ర చేసిన లింగన్నవాయి గ్రామస్తులు

## - జోగులాంబ ఆలయ ముందు 101 టెంకాయలు కొట్టిన అభిమానులు - అమ్మవారి స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు











**అల్లంపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని సీఎంగా కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సీఎం కావాలని అల్లంపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్సీఎస్ సంపత్ కుమార్ భారీ మెజార్టీతో గెలవాలని శుక్రవారం రోజు అలంపూర్ మండలం లింగనవాయి గ్రామానికి చెందిన 20 మంది అభిమానులు అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాల నుండి పాదయాత్రను అల్లంపూర్ ఎంపీపీ బేగం గోకారి ఆధ్వర్యంలో ప్రారంభించారు. శుక్రవారం రోజు లింగనవాయి గ్రామానికి చెందిన 20 మంది అభిమానులు గ్రామస్తులు దక్షిణ కాశీగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి ఐదో శక్తి పీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ అమ్మవారి ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అలంపూర్ ఎంపీపీ బేగం గోకారి మాట్లాడుతూ అనంతరం జోగులాంబ అమ్మవారి ఆలయం ముందు 101 టెంకాయలను అభిమానులు అమ్మవారికి స్వామివారికి సమర్పించారు. అల్లంపూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ భారీ మెజారిటీతో గెలుస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అందులో సంపత్ కుమార్ మంత్రి పదవి త్వరలో చేపట్టబోతున్నాడని అన్నారు. అల్లంపూర్ నియోజకవర్గం అన్ని విధాల బడుగు బలహీన వర్గాలు ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలు ప్రజలు అన్ని కులాలకు చెందిన ప్రజలు అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. అలంపూర్ నియోజకవర్గ ప్రజలు నవంబర్ 30వ తేదీన వేసిన ఓట్ల సందర్భంగా సంపత్ కుమార్ ను అన్ని కులాలకు చెందిన ప్రజలు మహిళలు యువత అందరూ ఆకర్షితులై 6 గ్యారంటీల సంక్షేమం కొరకు ప్రజలు సంపత్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలవబోతున్న సంపత్ ను కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో భారీ మెజార్టీతో గెలిపించి మంత్రి పదవితో అల్లంపూర్ నియోజకవర్గం అభివృద్ధిని చూస్తారని వారి సందర్భంగా అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అల్లంపూర్ అభివృద్ధి వెనుకబడి ఉందని నియోజకవర్గంలో సంపత్ కుమార్ మంత్రి పదవి చేపట్టబోతున్నాడని నియోజకవర్గం అభివృద్ధిని గత పాలకులు ఎవరు అడ్డుకోలేరని అన్నారు. నియోజకవర్గంలోని పేద ప్రజలు మహిళలు యువత అందరూ అభివృద్ధి చెందే దిశగా సంపత్ కుమార్ ముందుకు తీసుకెళ్తాడని తెలిపారు. నియోజకవర్గంలో ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షలు ఉన్న నిరుద్యోగులకు అధికారంలోకి చేపట్టిన తక్షణమే నిరుద్యోగ సమస్య తీర్చడం జరుగుతుందని అన్నారు .నియోజకవర్గంలోని రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీర్చడం జరుగుతుందని ప్రతి ఒక్క నిరుద్యోగి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అష్టాదశ శక్తిపీఠంలోని ఐదవ శక్తిపీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను అటు తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలోని మంత్రి పదవి చేపడుతున్న సంపత్ కుమార్ అమ్మవారి స్వామి ఆలయాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్తారని తెలిపారు. అలంపూర్ లోని గాంధీ విగ్రహం కు పూలమాలవేసి ఒకటి నుండి పెద్ద ఎత్తున శ్రీశైలం కు పాదయాత్రగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో లింగనవాయి గ్రామానికి చెందిన మహేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు

## - డిఇఓ గోవిందరాజులు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** విద్యార్థులలో సృజనాత్మక శక్తి వెలికి తీసి వారిలోని ఆలోచన శక్తిని, సైన్స్ పరిజ్ఞాన పరిశీలనా నైపుణ్యాన్ని మరియు ప్రయోగ నైపుణ్యాలను పెంపొందిస్తూ భావి శాస్త్రవేత్తలను తయారు చేయడానికి అవకాశం కలిగించే జిల్లాస్థాయి విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన డిసెంబర్ రెండవ వారంలో నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రింద తెలియపరిచిన ప్రదర్శనలో నిర్వహించు అంశాల వారీగా విద్యార్థులు తమ ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రధాన అంశము: సమాజం కోసం శాస్త్ర సాంకేతిక విద్య ఉప అంశాలు: 1. ఆరోగ్యం 2. పర్యావరణహిత జీవన విధానం 3. వ్యవసాయం 4. కమ్యూనికేషన్ మరియు రవాణా 5. గణన నైపుణ్యం జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థుల నుండి పైన తెలిపిన అంశాల నుండి ఉన్నత పాఠశాల నుండిఏవేని రెండు ప్రదర్శనలు ప్రాథమికోన్నత పాఠశాల నుండి ఒక ప్రదర్శన తప్పకతీసుకురావాలని డిఈఓ అన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్‌ఫెయిర్)లోనే గత విద్యా సంవత్సరం ఎంపికైన 66 ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనలు కూడా ప్రదర్శించవలనని డిఈఓ సూచించారు. వైజ్ఞానిక ప్రదర్శనతో పాటు విద్యార్థులకు సెమినార్ ను కూడా నిర్వహిస్తారని అన్నారు. సెమినార్ అంశము: ఆరోగ్య మరియు సుస్థిరమైన భూగ్రహం కోసం-చిరుధాన్యాలు. విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో మంచి ప్రదర్శనలు ప్రదర్శించేటట్టు సైన్స్ మరియు గణిత ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని డీఈవో సూచించారు. మరిన్ని వివరములకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి (9989921105)ని సంప్రదించాలి ఆయన కోరారు.

# పీజీ సెమిస్టర్ ఫలితాల విడుదలలో జాప్యమెందుకు

## - ఎఐఎస్ఎఫ్ డిమాండ్ - పియు విసి స్పందించాలి

## - కార్పొరేట్ బాటలో ప్రభుత్వ కళాశాలలు




**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఉన్న పీజీ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఫోర్త్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదలై రెండు వారాలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యార్థులకు చెప్పడంలేదని శుక్రవారం ఓ ప్రకటనలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు.విద్యార్థులు స్వయంగా కళాశాలకు వెళ్లి అడిగిన కళాశాల ఫీజు మొత్తం చెల్లిస్తేనే మీకు రిజల్ట్ చెప్తామని యాజమాన్యం అంటున్నారు. రెండు వారాల నుండి విద్యార్థులకు రిజల్ట్ చెప్పకుండా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. కార్పొరేట్ కళాశాల కన్నా ప్రభుత్వ కళాశాలలు ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. పాలమూరు విశ్వ విద్యా లయం ప్రైవేట్ విశ్వ విద్యాలయం లాగా వ్యవరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీ పరిధిలోని వనపర్తి పీజీ కళాశాలలో పీజీ ఫోర్త్ సెమిస్టర్ రాసిన విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. యూనివర్సిటీ విసి కి సమాచారం ఇచ్చిన సరిగ్గా పట్టించుకోవడంలేదని అన్నారు. ఈ విషయం పై విసి నీ కలువలనుకున్న అందుబాటులో ఉంటలేదని అన్నారు. పిజీ కళాశాలలకు పాలమూరు యూనివర్సిటీ నుండి ఫీజు మొత్తం కడితేనే ఫలితాలు చెప్పాలని ప్రతి కళాశాలకు సర్కులర్ పంపినట్లు తెలిసిందని అన్నారు. అది సరైన పద్ధతి కాదని అన్నారు. తక్షణమే పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఉన్న పిజీ కళాశాలలలో ఫోర్త్ సెమిస్టర్ రాసిన విద్యార్థులకు రిజల్ట్ తెలియజేయాలని అన్నారు.పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే నిర్ణయాలను విశ్వ విద్యాలయం ఉపసంహరించుకోవలని డిమాండ్ చేసారు.లేకపోతే విద్యార్థుల సమస్య పరిష్కారము కొసం ఉద్యమిస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్,నాయకులు నందు, అంజి ,బాలాజీ, రమేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్‌కు ఈవీఎంల తరలింపు



**గద్వాల మేజర్ న్యూస్:** ప్రియదర్శిని డిగ్రీ కళాశాల నుండి ఉదయం పోలింగ్ అనంతరం వచ్చిన ఈవీఎంలను పోలీసుభద్రత , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదుల అందరి ఆధ్వర్యంలో సీల్ చేసి గోనుపాడు పాలిటెక్నిక్ కళాశాల స్ట్రాంగ్ రూమ్ కు తరలించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. ఈ నెల 3న జరిగే ఎన్నికల లెక్కింపు కార్యక్రమానికి ఇవిఎం లను స్థానిక పోలీసులు, ఆర్మడ్ రిజర్వు, కేంద్ర బలగాలతో స్ట్రాంగ్ రూమ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ గారితో పటు గద్వాల్ రిటర్నింగ్ అధికారి అపుర్వ్ చౌహాన్, గద్వాల్ తహసిల్దార్ నరేందర్, పోలీస్, సంబంధిత అధికారులు ఉన్నారు.